<u>ఎస్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనర్ కార్యాలయము , విజయవాడ</u>

<u>పత్రికా ప్రకటన</u> <u>తేది:17-08-2024</u>

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సూచనలకు అనుగుణంగా మరియు ఎస్.టి.ఆర్ జిల్లా పోలీసు కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజశేఖర్ బాబు , ఐ.పి.యస్ వారి అదేశాల మేరకు, విజయవాడ నగరములోని ద్విచక్ర వాహన మెకానిక్ లకు మరియు డిస్ట్రిబుటర్స్ తో శ్రీ కే.చక్రవర్తి, డి.సి.పి. ట్రాఫిక్ గారి అధ్వర్యంలో ది 17-08-2024వ తేదిన కమాండ్ కంట్రోల్ రూమ్ నందు మీటింగ్ నిర్వహించి, వారికీ రహదారి భద్రతా నియమాలు , MV Act చట్టాల మీద అవగాహన కల్పించినారు. అంతే కాక నగరంలో యువకులు వారి ద్విచక్ర వాహనములకు శబ్ద కాలుష్యము చేయు సైలెన్సర్స్ బిగించి రహదారులపై తిరుగుచూ ప్రజలకు ఇబ్బంది కలుగచేయుచు భయ బ్రాంతులకు గురిచేయు చున్నందున, సదరు అంశముపై ఈ క్రింది సూచనలు చేసి వారికి నోటీసులు ఇచ్చి ఈ అంశము పై నగర ట్రాఫ్ఫిక్ విభాగము కఠిన చర్యలు తీసుకొబడునని తెలిపినారు.

** కంపెనీ అమర్చిన సైలెన్సర్ తప్ప , వాహన దారుడు ఆన్ లైన్ లో కొన్నవి గాని, ఇతర రాష్ట్రముల నుండి కొన్నవి శబ్ద కాలుష్యము కలుగ చేయు వాటిని బిగించరాదు

** శబ్ద కాలుష్యము చేయు సైలేన్సర్స్ మార్చమని వాహన దారులు ఒత్తిడి చేసిన యెడల అటువంటి వ్యక్తుల వివరాలను పోలీసు వారికి తెలియజేయ వలెను.

** ద్విచక్ర వాహనముల సేల్స్ డిస్ట్రి బూటర్స్ మరియు మెకానిక్ లు లాభాపేకతో శబ్ద కాలుష్యము చేయు సైలేన్సర్స్ అమ్మరాదు మరియు వాహనములకు అమర్చరాదు.

**పోలీసు వారి తనిఖీలో శబ్ద కాలుష్యము కలుగ చేయు వాహనములు పట్టుకున్నప్పుడు, వాహన దారులతో పాటు దానిని బిగించిన డిస్ట్రి బూటర్స్ మరియు మెకానిక్ పై కుడా చట్ట ప్రకారము చర్యలు తీసుకోనబడును

కావున ద్విచక్ర వాహన మెకానిక్ లు పై సూచనలు పాటించి విజయవాడ పోలీసు వారికి సహకరించి ప్రజల కు కలుగు అసౌకర్యము నివారించుటలో తమ వంతు సహకారము అందించవలసినదిగా కోరడమైనది.

పై అవగాహనా కార్యక్రమానికి ట్రాఫిక్ ఏ.డి.సి.పి శ్రీ డి.ప్రసాద్ , ట్రాఫిక్ ఏ.సి.పిలు, మరియు సి.ఐల తో పాటు Veedu స్వచ్చంద సంస్థ శ్రీ వాసు గారు పాల్గొని పై సూచనలు చేసినారు.